# తెలంగాణ దిశ
## భాగ్యనగరి

హైదరాబాద్ | రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్-మల్కాజిగిరి    ఆదివారం 11 జనవరి 2026    పేజీలు : 01




## ఘనంగా మహిళా కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షురాలు

# తాటికాయల కోమలత జన్మదిన వేడుకలు









**గుండ్ల పోచంపల్లి, జనవరి 10, (తెలంగాణ దిశ):** మహిళా కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షురాలు తాటికాయల కోమలత జన్మదిన వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పలువురు పార్టీ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేయగా, పూలమాలలు, శాలువాలతో కోమలతను ఘనంగా సన్మానించారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ బలోపేతం కోసం కోమలత చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకువెళ్లడంలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. అలాగే సమాజంలో పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న కోమలత భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆమె నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని పలువురు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్, టిపిసిసి కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ గుండ్ల పోచంపల్లి అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహా యాదవ్, మహిళా కాంగ్రెస్ దమ్మాయిగూడ డివిజన్ అధ్యక్షురాలు జూపల్లి శోభారాణి, నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, బండారి నరేందర్, బేరి ఈశ్వర్, పోచయ్య, మల్లేష్ గౌడ్, బాలమల్లేష్, గడీల కృష్ణారెడ్డి, చాప రాజు, జాకెట్ దేవరాజ్, గుండ వినోద్, సంపత్ గౌడ్, సాయిపేట మల్లేష్, సంపత్ యాదవ్, మహేందర్ వర్మ, రంజిత్ ముదిరాజ్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు శిల్ప, మమత, పరమేశ్వరిలు పాల్గొన్నారు.